APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం

సంపుటి : 1 సంచిక : 29 | 01-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar






## లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులు విరాళం

### ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రాటెక్ సాయం

### పుస్తకాల ట్రక్ ను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి లోకేశ్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పథకా నికి హైదరాబాద్ కు చెందిన కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రాటెక్ లిమిటెడ్ లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులను విరాళంగా అందించింది. సుమారు రూ.40 లక్షల విలువైన నోట్ పుస్తకాలు, పెన్నులను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్నారు. ఈ మేరకు నోట్ పుస్తకాల పంపిణీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఇవాళ లాంఛనంగా ప్రారంభించారు. పుస్తకాల ట్రక్ ను జెండా ఊపి ప్రారం భించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రా టెక్ లిమిటెడ్ ఎండీ కేఎల్ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ కె.ప్రీతమ్ రెడ్డి, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే అన్ని నిజాలు బయటకు..

### నేనెప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు
### సీఎం స్టాలిన్.. నన్ను టార్గెట్ చేయండి..
### నా ప్రజలను కాదు కరూర్ తొక్కిసలాట ఘటనపై టీవీకే వ్యవస్థాపకుడు విజయ్



41 మందిని బలితీసుకున్న తమిళనాడు లోని కరూర్ తొక్కిసలాట ఘటనపై టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు, నటుడు విజయ్ తొలిసారి స్పందించారు. త్వరలోనే అన్ని నిజాలు బయటకు వస్తాయన్నారు. తన జీవితంలో ఇంత విషాదకరమైన పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కొనలేదని, ఈ ఘటన నన్ను కలిచి వేసిందని, ప్రస్తుతం మనసు పూర్తిగా పెయిన్తో నిండిపోయిందన్నారు. త్వరలో బాధిత కుటుంబాలను పరామర్శిస్తానని చెప్పారు. తాను ఇప్పటికే 5 జిల్లాల్లో ప్రచారం చేశానని, కానీ ఇది కరూర్ మాత్రమే ఎందుకు జరిగింది? మిగతా చోట్లా ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. సీఎం స్టాలిన్ కావాలనుకుంటే తన మీద ప్రతీకారం తీర్చుకోవాలని, అంతేకానీ ప్రజలపై, తమ పార్టీ నాయకులపై చూపిం చవద్దన్నారు.

## చేసిన మంచిని చెప్పండి

అధికారం చేపట్టిన తర్వాత మనం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సూచించారు. అమరావతి నుంచి ఇవాళ ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను సవెళ్లాలన్నారు. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చేసిన పనులను ప్రజలకు చెప్పుకున్నప్పుడే ప్రభుత్వంపై నమ్మకం ఏర్ప డుతుందన్నారు. ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. సమర్థ పాలనకు, అసమర్థ పాలనకు తేడాలు వివరించాలని సూచించారు.




### సాయంత్రం ఢిల్లీలో అమిత్‌షాతో భేటీ

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట మంత్రి నారా లోకేశ్ కూడా ఉన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలతో సీఎం భేటీ కానున్నారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు సీఐఐ పార్టనర్ షిప్‌సమ్మిట్ కర్టెన్‌రైజర్ కార్యక్రమానికి వారిద్దరు హాజరు కానున్నారు. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఈ సద స్సును నిర్వ హిస్తున్నారు. విశాఖ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. రాత్రి 8 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఢిల్లీకి చేరుకున్నారు. ప్రధాని మోడీని కూడా కలిసే అవకాశం ఉంది. అక్టోబర్ 16న కర్నూలులో జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధాని మోడీని చంద్రబాబు ఆహ్వానించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే దిశగా వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఎం చర్చలు జరిపే అవకాశం ఉంది. పలువురు కేంద్రమంత్రులను మంత్రి లో కేశ్ కలిసే అవకాశం ఉంది. రాష్ట్ర ఐటీ, విద్య రంగాలకు సంబంధించిన కేం ద్ర సహకారంపై చర్చించనున్నట్లు తెలిసింది. ఒకే రోజు సీఎం చంద్ర బాబు, ఆయన తనయుడు లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏపీ ప్రభుత్వం తరపున జోగులాంబకు పట్టువస్త్రాలు

### సమర్పించిన కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి




ఐదవ శక్తి పీఠంగా విరాజిల్లుతు తున్న అలంపూర్ జోగులాంబ దేవికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించింది. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది మాదిగి ఈ ఏడాది కూడా ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం తరపున ఇవాళ కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకు ముందు కలెక్టర్కు ఆలయ ఈవో, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ సిరి ముందుగా బాలబ్రహ్మేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయానికి చేరుకొని పట్టు వస్త్రాలు అందజేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, అర్చకులు కర్నూలు కలెక్టర్ కు శాలువాతో సన్మానించి ప్రసాదం అందజేశారు.

## త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ

త్రివిధ దళాలను ఉద్దేశించి మంగళవారం దిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. మారుతున్న యుద్ధరీతులకు అనుగుణంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని సూచించారు. త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఓ ఉదాహరణ అని చెప్పారు. "మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి.

ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం. విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది.ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది. నేటి ప్రపంచంలో మనం సైబర్ దాడులు, సమాచార యుద్ధ ముప్పును ఎదుర్కొంటున్నాం. దాంతో త్రివిధ దళాల పనిని సమన్వయం చేసే వ్యవస్థను మనం అభివృద్ధి చేసుకోవాలి.





## రూ.5 కోట్ల కరెన్సీతో అలంకరణ

### విశాఖలో ధగధగ మెరిసిన కన్యకాపరమేశ్వరి
### 7 కేజీల బంగారం, 12 కేజీల వెండీ వినియోగం

విశాఖలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు బంగారం, నోట్ల ధగధగ లతో మెరిసిపోయారు. దేవీ శరన్నవరాత్రి వేడుకలు విశాఖలోని ఓల్డ్ టౌన్ పరిధిలో ఉన్న కురుపాం మార్కెట్ ప్రాంతంలో కన్ను లపండువగా నిర్వహిస్తున్నారు. అక్కడ 148 ఏళ్ల పురాతన కన్య కాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి రోజుకొక అలంకరణ చేస్తున్నారు. 9వ రోజు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని మహాలక్ష్మి అలంకరణలో తీర్చిదిద్దారు. 7 కేజీల బంగారు ఆభ రణాలు, బిస్కెట్లు, 12 కేజీల వెండి, రూ.5 కోట్ల నగదుతో అమ్మవారిని నిండుగా అలంకరించారు. అలాగే ఆలయంలో 250 మంది మహిళలతో కోటి కుంకుమార్చన నిర్వహించారు. మహాలక్ష్మిదేవిగా అమ్మవారిని చూసేందుకు రెండు కళ్లూ సరిపో లేదని భక్తులు తెలిపారు.

## ఎయిర్ బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్



మేకిన్ ఇండియా అమలుకు తొలిసారి దిల్లీలో ఎయిర్‌బస్ బోర్డు సమావేశం జరిగింది. ఈ భేటీకి ఏపీ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. రాష్ట్రానికి రావాలని ఎయిర్‌బస్ ప్రతినిధులను లోకేశ్ ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరో స్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.




## అర కిలోమీటర్ వెనక్కి సముద్రం

### - సునామీ వస్తుందని స్థానికులు ఆందోళన
### అంతర్వేదిలో భయానక వాతావరణం

ఉవ్వెత్తున ఎగసి పడే అలలు, పర్యాటకులతో సందడిగా ఉండే సముద్రం వద్ద భయానక వాతావ రణం నెలకొంది. సుమారు అర కిలోమీటర్ వెనక్కి వెళ్లడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పేరు వినగానే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు అక్కడున్న సముద్రం కూడా గుర్తొస్తుంది. సముద్రంలో గోదావరి వశిష్ఠ నది కలిసే పుణ్య ప్రదేశం అంతర్వేది. అందుకే పుణ్యక్షేత్రంగా, పిక్నిక్ స్పాట్ గా ప్రసిద్ధి చెందింది.అంతర్వేది తీరంలో సముద్రం 500 మీటర్లు (అర కిలోమీటర్ ) వెనక్కి వెళ్లింది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమి తిథుల్లో సముద్రం ఆటుపో ట్లకు గురువుతుంది. ఆ తిథులు సమీపంలో లేకపో యినా సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో సునామీ రాబోతుందంటూ గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

## 50 గజాల్లోపు అనుమతి అక్కర్లేదు




### ఇల్లు కట్టుకునే పేద, మధ్య తరగతికి ప్రభుత్వం గుడ్ న్యూస్ ఇంటి నిర్మాణ రిజిస్ట్రేషన్ ఫీజు రూపాయి మాత్రమే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పండగ రోజుల్లో శుభవార్త అందించింది. పేదలు, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల నిర్మాణాన్ని సులభతరం చేయడానికి కీలక నిర్ణయం తీసుకుంది. 50 చదరపు గజాల వరకు స్థలంలో, గ్రౌండ్ ఫ్లోర్ లేదా గ్రౌండ్ ప్లస్ ఎ అంతస్తుల నివాస భవనాల నిర్మాణానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదని ప్రభుత్వం ప్రకటించింది. ఇంటి నిర్మాణ రిజిస్ట్రేషన్ ఫీజు కేవలం రూ.1 మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించింది.

## తిరుమలలో వైభవంగా సూర్యప్రభ వాహన సేవ

తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడు భక్తులకు అభయప్రదానం చేశారు. వాహనసేవను తిలకించేందుకు భారీగా భక్తులు మాడవీధుల్లోకి తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంటకు స్నపన తిరుమంజనం, రాత్రి 7 గంటల నుంచి చంద్రప్రభ వాహనసేవ నిర్వహించనున్నారు.



## విశాఖ సదస్సుపై కేంద్ర ఆర్థికమంత్రితో చర్చించిన సీఎం చంద్రబాబు



# వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి ఎమ్మెల్యే ఇంటూరి

**– ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దుతాం**

**– స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని, వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా చేపట్టిన “స్వస్థ నారి - సుశక్తి పరివార్” కార్యక్రమంలో భాగంగా మంగళవారం కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ప్రత్యేక వైద్య శిబిరంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత అధికంగా కనిపిస్తోందని, దీని నివారణకు ఆరోగ్య సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి కూడా తీవ్ర స్థాయిలో ప్రబలుతోందని, ప్రతిరోజు తన కార్యాలయం నుంచి మూడు నుండి నాలుగు క్యాన్సర్ పేషెంట్లకు సిఫార్సు లేఖలు ఇస్తున్నామని, దీన్ని బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరించాలని, హెల్త్ అధికారులు విధిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని ఆదేశించారు.

**డయాలసిస్ యూనిట్ సిబ్బందిపై హెచ్చరికలు..**

ఎమ్మెల్యే ఇంటూరి ఆసుపత్రిలోని డయాలసిస్ యూనిట్, నెఫ్రో ప్లస్ ను సందర్శించి, దాని నిర్వహణపై డాక్టర్ శేషారెడ్డి ని పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన డయాలసిస్ యూనిట్ లో పనిచేసే టెక్నీషియన్లు రోగుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు, భోజన పంపిణీ విధానం గురించి కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధులు కందుకూరు ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఇంటూరి హామీ ఇచ్చారు. ఉలవపాడు మండలం రామాయపట్నం పోర్ట్ పరిధిలో రాబోతున్న భారీ పరిశ్రమల నుండి సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించి ఆసుపత్రికి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1994లో 30 పడకల ఆసుపత్రిగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి, ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య విషయంలో ఎంత మొత్తంలో అయినా నిధులు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని మరియు ముఖ్యమంత్రి సహకారంతో ఈ ఆసుపత్రి అభివృద్ధికి రాజీ లేకుండా ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ప్రతిరోజు 500 నుండి 600 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమ చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతలను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం సక్షమ్ సంస్థ ఆధ్వర్యంలో 10 మందికి అలింకో కంపెనీకి చెందిన వినికిడి మిషన్లను ఎమ్మెల్యే అందించారు. ఆపరేషన్ థియేటర్లను ఆయన పరిశీలించారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఏరియా ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల



తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, శిగా తిరుపాలు, ముప్వల భూషయ్య, ఈ పట్టణ పార్టీ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాద్ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన వాసవి మాత

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**




కందుకూరు పెద్ద బజారు లో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఆలయ అధ్యక్షులు కోట నరసింహం ఆధ్వర్యంలోఎంతో వైభవంగా జరుగుతున్నాయి. నేడు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ వాసవి అమ్మవారు భక్తులకు దుర్గామాత రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని ఆలయాన్ని కన్నుల పండుగగా అలంకరించారు. మహిళా భక్తులు లలిత సహస్రనామ పారాయణం చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## బుర్రా ను మర్యాదకపూర్వకంగా కలిసిన పూసపాటి.



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

వైఎస్ఆర్ సిపి ఐటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి పూసపాటి జగన్ మోహన్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త బుర్ర మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులను తీసుకోన్నారు. పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల క్రితం బెంగుళూరు, డిల్లీ లలో జరిగిన ఐటీ విభాగంకి సంబంధించిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందని, రానున్న రోజుల్లో పూణే, చెన్నై, హైదరాబాద్ నగరాలలో ఐటీ, నాన్ ఐటి ఉద్యోగులు, విద్యార్థులు, మరియు వివిధ నగరాల్లో ఉద్యోగ, వ్యాపార రీత్యా స్థిరపడినటువంటి వైఎస్ఆర్సిపి అభిమానులను చాప్టర్లుగా ఏర్పర్చి వాటి ద్వారా పార్టీనీ బలోపేతం చేసేందుకు చేస్తున్న కార్యక్రమాల గురించి బుర్రా గారితో చర్చించడం జరిగిందని తెలియజేశారు.. పార్టీల అధికారంలో ఉన్న. లేకున్నా.. పార్టీ కోసం, జగన్న కోసం, తాను శక్తి వంచనతో పనిచేస్తున్నందుకు పూసపాటి జగన్ ని బుర్ర మధుసూదన్ అభినందించారు.

## పేదలకు వరం సీఎం సహాయనిది

**– ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**







**కనిగిరి : ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం సహాయనిది పేదల పాలిట వరంగా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. నియోజకవర్గానికి చెందిన 62 మంది వివిధ రకాల వ్యాధులకు ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవడంతో ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు 41, 32,368 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం వైద్యం కోసం విశేషంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలన్న ప్రజలు సుఖసంతోషాలతో హాయిగా ఉండాలన్న ఓటర్లు ప్రభుత్వం పాలన ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం పేద ప్రజలకు వరం

**– మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

డయాలసిస్ కేంద్రం పేద ప్రజలపాలిట వరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం ప్రభుత్వాసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రక్తపరీక్ష,డయాలసిస్ కేంద్రాలను పరిశీలించారు. డయాలిసిస్ కేంద్రంలో వైద్యం పొందుతున్న కిడ్నీ బాధితులకు సకాలంలో వైద్యం అందిస్తున్నారా లేదా మందులు సకాలంలో అందిస్తున్నారా అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు.రోగులు పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు.ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అధునాతన పరికరాల ద్వారా కిడ్నీ బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.రోగులకు ఎలాంటి అసౌక ర్యం లేకుండా నాణ్యమైన వైద్యం అందించ్చాలని వైద్యాధి కారులకు ఆదేశించారు. వైద్యాధి కారులు రోగుల



పట్ల ప్రేమానురాగాలతో ఆప్యాయతతో మెరుగైన వైద్యం అందించ్చాలన్నారు. చైర్మన్ తో పాటు గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.



## నిబంధనలు అతిక్రమించే వారికి కౌన్సిలింగ్

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**



నిబంధనం అతిక్రమించి వాహనాలు నడిపే వారికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు కనిగిరి ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి , కనిగిరి ఎస్సై టి. శ్రీరామ్, హెచ్ ఎం పాడు ఎస్ ఐ కే మాధవరావు ఆధ్వర్యంలో , సిబ్బందితో కలిసి కనిగిరి టౌన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ , త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న 110 మంది వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి, అనంతరం మోటార్ వాహనాలు చట్టం ప్రకారం జరిమానా విధించి, మరలా పునరావృత్తం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై చలానా



**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి**

నిబంధనలకు విరుద్ధంగా నడిపిన వాహనాల యజమానులపై చలన విధించినట్లు ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కనిగిరి ఎస్డిపిఓ సూచనలమేరకు, కొండపి సర్కిల్ సీఐ ఆధ్వర్యంలో కొండపి పోలీసు స్టేషన్ ఎస్ఐ బి. ప్రేమ్ కుమార్ తన సిబ్బందితో కలిసి కొండపి లో తిరుగుతున్న హెల్మెట్ లేని వాహనాలకు, రాంగ్ పార్కింగ్ వాహనాలను గుర్తించి వాటికి చలానా విధించి నట్లు తెలిపారు.

# బాబు మీకు దండం ఈ కంపు నుండి రక్షించండి..





**– ఆ కాలనీకి వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే !**
**– భరించలేని దుర్గంతం అయినా స్పందించని యంత్రాంగం**

**రావికమతం ప్రజలకి చేరువ ప్రతినిధి**

గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అని ఓ కాలనీ దుర్గంధం మధ్య నలిగిపోతుంది. అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న స్పందించడం లేదని కాలనీకి చెందిన దళితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా రావికమతం మండల కేంద్రంలో సుమారు 6వేల జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ఊర్లోని చెత్త అంతా జెడ్పీ హైస్కూల్, తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ కాలనీలో పడేస్తున్నారు. రోడ్డును కప్పేసి మరీ చెప్పను వేస్తున్నారు. 50కుటుంబాల్లోని 250మంది జనాభా ముక్కు మూసుకుని రాకపోకలు చేసేలా చేస్తున్నారు. దళితవాడలోని అనధికార డంపింగ్ యార్డు విషయమై జిల్లా కలెక్టర్‌తో పాటు ఎంపీడీవో, తహసీల్దార్‌లకు పలు మార్లు ఫిర్యాదిచ్చినా స్పందన లేదు.

**చెత్త కారణంగా దోమలు, జ్వరాలు**

అంబేద్కర్ కాలనీకి చేరుతున్న చెత్త కారణంగా అక్కడి దళితులెవ్వరూ భోజనాలు కూడా సరిగా చేయడం లేదు. దోమలు విజృంభిస్తున్నాయి. జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. ఎప్పుడ్కైనా పత్రికల్లో వార్త వస్తే అప్పుడు మాత్రం అధికారులు స్పందిస్తున్నారు. ఆ తర్వాత మాత్రం మరి పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది డెంగ్యూ కారణంగా అనేక మంది మంచానపడ్డారు. వైద్యాధికారులు కూడా తూతూ మంత్రంగానే శిబిరాలు పెడుతున్నారు. ఏపీ ప్రభుత్వం చెత్త సంపద కేంద్రాల పేరిట నెలనెలా ప్రతి మూడో శనివారం శుభ్రత పరిశుభ్రత అంటూ ప్రకటనలిచ్చేస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ ప్రధాన ఆరోపణ ఏంటంటే అగ్రకులాల వారంతా దళితుల ఇళ్ల వద్ద చెత్త వేస్తున్నారన్నదే. ఇటీవల వాలి మరక రవణమ్మ అనే మహిళ డెంగ్యూతో బాధపడుతూ ఆస్పత్రి ఖర్చులకే రూ. 10వేలు పెట్టాల్సి వచ్చిందని ఆ ప్రాంత వాసులు గుర్తు చేస్తున్నారు. బుడతల దేవుడమ్మ అనే మహిళకు గేదెలుండేవి. వాటిని మేపేందుకు వడ్డీకి అప్పు తెచ్చింది. ఇప్పుడిక్కడ చెత్త కారణంగా ఆ గేదెలు మృతి చెందాయంటూ ఆమె రోధిస్తోంది. జిల్లా కలెక్టర్ ఒక రోజు ఇక్కడ పల్లె నిద్ర చేస్తే పరిస్థితి తెలుస్తుందంటూ బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అసలే వర్షాకాలం..ఆపై దోమల రొద. తమ ప్రాణాల్ని కాపాడండంటూ కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చెవ్వేటి సూరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె. గోవిందరావు, రాజుతో పాటు స్థానికులు వాలిశెట్టి రాజులమ్మ, బుడతల సత్యవతి, దళితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# “దసరా ఉత్సవాల 9వ రోజు దుర్గా దేవిగా భక్తులకు దర్శనం”

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**



కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలోని దత్త పీఠంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం నవరాత్రి ఉత్సవాల 9వ రోజు కావడంతో భక్తులకు దుర్గా దేవిగా శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, ఉదయం అన్నవరపు వెంకటేశ్వర్లు అన్నపూర్ణా దంపతుల చేత పుష్పార్చన జరగగా, సాయంత్రం ఈదర సాయి లక్ష్మీ శ్రీచక్ర కుంకుమార్చన, నవదుర్గల పూజ, లక్ష్మీ గణపతి హెూమం, రుద్రహెూమం నిర్వహించారు. దత్త పీఠం ప్రతిరోజు ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, మేళతాళాలు మరియు భక్తి సాంస్కృతిక కార్యక్రమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించబడుతోందని నిర్వాహకులు సాగర్ దత్త తెలిపారు. ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు.

# సుబ్బానాయుడు ను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పోతుల



**వలేటివారిపాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి**

వలేటివారిపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం (చిన్న) లక్ష్మీరాజ్యం ల జేష్ఠ పుత్రుడు సుబ్బానాయుడు వివాహ మహెూత్సవ కార్యక్రమం ఈనెల 2న ఎస్వీఎస్ కళ్యాణమండపం కందుకూరులో జరగనున్నది. మంగళవారం మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు పోలినేనిపాలెం గ్రామంలోని వరుని స్వగృహానికి వెళ్లి నూతన వరుడు సుబ్బానాయుడు ను ఆశీర్వదించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రత్యేక కనబరిచిన చిన్నారులకు ఎమ్మెల్యే అభినందనలు

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

కందుకూరు పట్టణానికి చెందిన చిన్నారులు తమ నాట్య ప్రతిభతో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై అద్భుతాలు సృష్టిస్తూ పట్టణానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. పట్టణంలోని శ్రీ నటరాజ నాట్యమండలి, సరస్వతీ నిలయం విద్యార్థులు ప్రతిష్టాత్మక నోబెల్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ ఘనత సాధించిన చిన్నారులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అద్భుత నాట్య ప్రదర్శన చేసిన చిన్నారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సర్టిఫికెట్లు, షీల్డులు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కందుకూరు చిన్నారులు ప్రపంచ వేదికలపై తమ ప్రతిభను చాటడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో సైతం ఈ చిన్నారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ





విజయాల వెనుక నాట్య గురువులు తిరుమలశెట్టి వెంకట దత్తేశ్వరి, కె. ప్రేమ్ కుమార్ ల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

విజయాల పరంపర నాట్య గురువు తిరుమలశెట్టి వెంకట దత్తేశ్వరి శిక్షణలో గత మూడేళ్లుగా ఈ సంస్థ చిన్నారులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతోంది. 2024 డిసెంబర్ 8న అంతర్జాతీయ శాస్త్రీయ సంగీత , నృత్య సంఘం (ఐసీఎండై) నిర్వహించిన శివతాండవం రావణఘట్టం కార్యక్రమంలో పాల్గొని, తిరుమలశెట్టి వెంకట దత్తేశ్వరి, చిత్రపు కార్తికవల్లి, చిత్రవు నాగ కృతికవల్లి, నాగసూరి శ్రీ హన్సిక నోబెల్ వరల్డ్ రికార్డ్స్ పుస్తకాల్లో స్థానం సంపాదించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 14న హైదరాబాద్ రవీంద్రభారతిలో, 28న నెల్లూరు రేబాల టౌన్ హాల్లో జరిగిన కార్యక్రమాలలో పి. లతికా, సిహెచ్. మన్విత, జి. సహస్, కె. గీతికా సహస్ర, ఎన్. హన్సిక, సిహెచ్. కార్తిక, సిహెచ్. కృతిక, పి. వి. సిరి, ఎం. యశస్విని, జి. సాన్వి, బి. వాసవి, కె. ప్రవిఘ్న, ఎస్. ఈషా, మాన్వి, ఈ. మన్విత వంటి చిన్నారులు “రైజింగ్ స్టార్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆదిపరాశక్తి అవార్డులుఅందుకున్నారు. ఇంతకుముందు కూడా ఈ విద్యార్థులు ఉగాది జాతీయ పురస్కారాలు, తిరుమల తిరుపతిలో జరిగిన “శ్రీ అన్నమయ్య పద నృత్యార్చన” వంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు.

# మండవ పుల్లయ్యకు ఘన నివాళి.




**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం మండవ పుల్లయ్య 12వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ ,దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల టిడిపి నాయకులు గుమ్మల్ల వెంకట్రావు, సన్న బోయిన నరసింహం, వడ్డే మాల్యాద్రి, పల్లపోతు రమేష్ బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సీఎం గా ఉంటేనే సీఎం సహాయనిధి అమలు.మంత్రి డోలా





**తూర్పు నాయుడుపాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు అధికారం లో ఉంటేనే ప్రజలకి సీఎం సహాయ నిధి ఆ పూర్తిస్థాయిలో అమలు జరుగుతుందని మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బాబు పాలనలో సీఎం సహాయ నిధినుండి పెద్ద మొత్తం లోలబ్ధిదారులు కిసహాయం అందుతుందన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యం అన్న రీతిలో సీఎం సహాయనిదే చెక్కుల పంపిణీ జరగడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దానిలో భాగంగా. కొండేపి నియోజకవర్గం లో మంత్రి ఎంతో చొరవ తీసుకొని నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉంటూ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితమయ్యాడనీ మంగళవారం తూర్పు నాయుడుపాలెం మంత్రి క్యాంప్ కార్యాలయం లోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సింగరాయకొండ మండలం మూలగుంటపాడు వెంకటేశ్వర కాలనీ గ్రామాని కి చెందిన సుదర్శన్ సంధ్య కి చెక్ ని అందజేశారు. ఈ కార్యక్రమం లో మూలగుంటపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సన్నెబోయిన మల్లికార్జున రావు, ప్రజా సేవకుడు అంబటి శ్రీనివాస్ రావు, మూలగుంటపాడు నాలుగో వార్డ్ సన్నెబోయిన వెంకట్రావు,వెంకటేశ్వర కాలనీ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కట్టా శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గొట్టం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న జెడ్పిటిసి మడతల.



**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

కనిగిరి మండలం ఏరువారిపల్లి పంచాయతీ అజీస్ పురం గ్రామస్తులు గొట్టం అంజయ్య కాశి లక్ష్మి దంపతుల కుమార్తె భార్గవి వివాహంలో కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి , ప్రెసిడెంట్ దమ్ము వెంకటయ్య, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, స్టేట్ వాలంటరీ జాయింట్ సెక్రెటరీ పూర్ణ భాస్కర్ రెడ్డి, ఏరువారి పల్లి పంచాయతీ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు ఏరువ రవీందర్ రెడ్డి, కనిగిరి మండల వాలంటరీ ఉపాధ్యక్షుడు పగడాల జగన్, మిట్ట రమేష్ రెడ్డి, గొట్టం శ్రీరాములు,గొట్టం అంజి కుమార్. గొట్టం మారం వెంకటేష్ రెడ్డిఅంజయ్య. ఆంద్రియ. గురయ్యా. వీరం రెడ్డి కొండారెడ్డి. ఎస్ కే పెద్దకాశిం. డాక్టర్ నాగబ్రహ్మం పాల్గొన్నారు.



# దర్శకురాలిని అన్‌ఫాలో చేసిన దీపికా పదుకొణె!

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పేరు గత కొన్ని రోజులుగా వార్తల్లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఆమె పేరు సోషల్ మీడియాలో వినిపిస్తోంది. దీనికి కారణం బాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు రావడమే.ఇటీవల ఫరాఖాన్ నటి వర్కింగ్ అవర్స్‌పై ఫన్నీగా కామెంట్ చేసిన విషయం తెలిసిందే. ఓ షోలో పాల్గొన్న దర్శకురాలు దీపికాను ఉద్దేశిస్తూ.. 'ఆమె ఇప్పుడు పనిచేసేదే 8 గంటలు.. ఇక ఈ షోకు ఎలా వస్తారు. ఆమెకు అంత టైం ఎక్కడ ఉంటుంది' అన్నారు. ఫరాఖాన్ సరదాగా అన్న ఈ మాటలు బాలీవుడ్‌లో చర్చకు దారితీశాయి. దీంతో నటి ఆమెను అన్‌ఫాలో చేసినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై దర్శకులు స్పందించారు. తాము మొదటినుంచి ఒకరినొకరం ఫాలో చేసుకోవడం లేదని తెలిపారు. 'హ్యాపీ న్యూ ఇయర్ సమయంలో మేం ఒక ఒప్పందం చేసుకున్నాం. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నాం. మేం ఒకరికి ఒకరం పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోం. ఎందుకంటే దీపికకు అలాంటివి నచ్చవు" అని స్పష్టతనిచ్చారు.వీరిద్దరూ కలిసి గతంలో కొన్ని సినిమాలకు వర్క్ చేశారు. 'ఓం శాంతి ఓం', 'హ్యాపీ న్యూ ఇయర్' సినిమాలకు ఫరాఖాన్ దర్శకత్వం వహించగా దీపిక ప్రధాన పాత్రలో నటించారు. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అప్పటినుంచి వీరి స్నేహం కొనసాగుతోంది.

# కర్ణాటకలో 'ఓజీ'కి ఆటంకాలు..
# స్పందించిన పవన్ కల్యాణ్



కన్నడ సినిమా 'కాంతార చాప్టర్ 1' టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవకాశం కల్పించనుంది. ఈ చిత్ర టికెట్ ధరల పెంపుపై చర్చ జరిగినట్టు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. తాను హీరోగా నటించిన 'ఓజీ' సినిమాకి కర్ణాటకలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుగు సినీ వర్గాలు పవన్ దృష్టికి తీసుకొచ్చాయి. ఈ సినిమా పోస్టర్లు, బ్యానర్లు తొలగించే చర్యలకు దిగుతున్నారని తెలిపాయి. దీనిపై పవన్ స్పందించారు.

"కర్ణాటకలో పరిణామాలను దృష్టిలో ఉంచుకొని అక్కడి చిత్రాలకు ఇక్కడ ప్రోత్సాహం ఇవ్వడం ఆపొద్దు. మంచి మనసుతో, జాతీయ భావనలతో ఆలోచనలు చేయాలి. కన్నడ కంఠీరవ డా.రాజ్ కుమార్ నుంచి కిచ్చా సుదీప్, ఉపేంద్ర, శివరాజ్ కుమార్, రిషబ్ శెట్టి వరకూ అందరినీ తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. సోదరభావంతో ఉన్నాం. మన సినిమాకు వ్యాపారపరంగా ఎదురవుతున్న ఇబ్బందులపై రెండు భాషల ఫిల్మ్ ఛాంబర్స్ చర్చించుకోవాలి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతా. కర్ణాటకలో ఎదురైన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని 'కాంతార చాప్టర్ 1'కి ఆటంకాలు కల్పించొద్దు" అని కోరారు.'కాంతార చాప్టర్ 1' టికెట్ ధరల పెంపు విషయంలో తెలుగు సినిమా పరిశ్రమ వర్గాల నుంచి కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తెలుగు సినిమాను కర్ణాటకలో విడుదల చేసే క్రమంలో పలు ఆటంకాలు ఎదురవుతున్నాయని, మన చిత్రాలకు టికెట్ ధరల పెంపు విషయంలో అక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండటం లేదని పేర్కొన్నాయి. తెలుగు సినిమా పోస్టర్లు, బ్యానర్లు తొలగించే చర్యలకు పాల్పడుతున్నా.. కన్నడ సినీ పరిశ్రమ నుంచి స్పందన రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాయి. 'ఆర్ఆర్ఆర్', 'గేమ్ ఛేంజర్', 'హరిహర వీరమల్లు', 'ఓజీ' సహా అక్కడ తెలుగు చిత్రాలను ఎదురైన ఆటంకాలను పలువురు ప్రస్తావించారు. అక్కడ తెలుగు సినిమాకు టికెట్ ధరల విషయంలో హైకోర్టుకు కూడా వెళ్లారని తెలిపారు. 'కాంతార చాప్టర్ 1' సహా కన్నడ చిత్రాలకు టికెట్ ధర పెంపుపై ముందుకు వెళ్లే విషయంలో పునరాలోచన చేయాలని సినీ వర్గాలు కోరాయి. దీనిపై పవన్ స్పందిస్తూ జాతీయ భావనతో సినిమాలను చూడాలని.. ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దని సూచించారు. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి నటించిన చిత్రమే 'కాంతార 1'. అక్టోబరు 2న విడుదల కానుంది.



# రెండేళ్లలో దర్శకత్వం

'సావరియా'చిత్రంతో 2007లో బాలీవుడ్ సినీ పరిశ్రమలో తన కెరీర్‌ను ప్రారంభించారు నటుడు రణ్‌బీర్ కపూర్. 'రాక్‌స్టార్', 'బర్ఫీ', 'సంజూ', 'బ్రహ్మాస్త్ర' లాంటి అనేక విభిన్నమైన చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించాడు. తాజాగా రణ్‌బీర్ దర్శకత్వం చేయాలని ఉంది అంటూ తన ఆలోచనల్ని అభిమానులతో పంచుకున్నాడు. ఇటీవలే 43వ పుట్టిన రోజును చేసుకున్న రణ్‌బీర్ ఇన్‌స్టా ఖాతా 'ఆర్బ్' వేదికగా లైవ్ సెషన్‌లో అభిమానులతో ముచ్చటించాడు. దర్శకుడు ఆర్‌కే అని అభిమాని వేసిన ప్రశ్నకు స్పందిస్తూ.."నేను ఓ చిత్రానికి దర్శకత్వం వహించాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ మధ్యే రచనకు సంబంధించిన వర్క్‌షాప్‌ని కూడా ప్రారంభించాను. రెండు ఆలోచనలతో నన్ను నేను ప్రేరేపించుకోవడానికి ఈ ప్రయత్నం మొదలుపెట్టాను. కానీ రాబోయే రెండు సంవత్సరాలలో అవి కచ్చితంగా కార్యరూపందాల్చి నేను చేసే ప్రాజెక్టులలో భాగం అవుతాయి"అని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలోనే రణ్‌బీర్ 'యానిమల్' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'యానిమల్ పార్క్' సినిమా చిత్రీకరణ 2027లో ప్రారంభమవుతుందని వెల్లడించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా రూపొందించనున్న ఈ సినిమా చాలా క్రేజీ చిత్రమని తెలిపారు.

# ఇది అనామ దేవుడి శాపం



ఆషికా రంగనాథ్, ఎస్ఎస్ దుశ్యంత్ ప్రధాన పాత్రధారులుగా సింపుల్ సుని తెరకెక్కించిన చిత్రం 'గత వైభవ'. దీపక్ తిమ్మప్ప, సుని సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా నవంబరు 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు. "నువ్వు ఏ జన్మలో పుట్టినను నీకు గాంధర్వ సంగమం కలగదు. ఇది అనామ దేవుడి శాపం" అనే డైలాగ్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తి రేకెత్తించేలా సాగింది. ఈ ప్రచార చిత్రాన్ని బట్టి.. ఇది చరిత్ర, పురాణాలతో ముడిపడిన ఫాంటసీ డ్రామాగా ముస్తాబైనట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: జూదా సాంధి, ఛాయాగ్రహణం: విలియమ్ జె డేవిడ్.

# పెళ్లి తర్వాత కొత్త చిత్రం?

గతేడాది కథానాయకుడు నాగచైతన్యతో వైవాహిక బంధంలోకి అడుగు పెట్టి కొత్త జీవితాన్ని ప్రారంభించారు నటి శోభిత. కానీ, ఆ తర్వాత తన నుంచి సినిమాల పరంగా ఏ కొత్త కబురు వినిపించలేదు. అయితే ఇప్పుడామె తదుపరి చిత్రం గురించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ప్రముఖ తమిళ దర్శకుడు పా.రంజిత్ రూపొందిస్తున్న 'వెట్టువమ్'లో ఆర్య, వీఆర్ దినేశ్‌లతో కలిసి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇదొక విభిన్నమైన ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. శోభిత ఇందులో యాక్షన్ కోణంలో సాగే శక్తిమంతమైన పాత్రలో అలరించనున్నట్లు తెలుస్తోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో తెరపైకి రానుంది. 'తంగలాన్' లాంటి విజయం తర్వాత పా.రంజిత్ నుంచి రానున్న సినిమా కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొని ఉన్నాయి.




## పూర్తిగా కోలుకున్న మమ్ముట్టి.. షూటింగ్‌పై అప్‌డేట్ ఇచ్చిన డైరెక్టర్

మలయాళ అగ్ర కథానాయకుడు మమ్ముట్టి పూర్తిగా కోలుకున్నారు. తిరిగి షూటింగ్‌లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని 'పేట్రియాట్' దర్శకుడు వెల్లడించారు. ఆయన కోలుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇన్ని నెలలుగా ఆయన విరామం తీసుకున్నప్పటికీ సినిమా షూటింగ్‌పై ప్రభావం పడలేదన్నారు. మహేశ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తోన్న 'పేట్రియాట్'లో మమ్ముట్టి, మోహన్‌లాల్, ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రల్లో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యాక మమ్ముట్టి ఆరోగ్య సమస్య కారణంగా కొన్ని రోజులు షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చి విశ్రాంతి తీసుకున్నారు. తాజాగా ఆయన హెల్త్‌పై దర్శకుడు అప్‌డేట్ ఇచ్చారు. "అక్టోబర్ 1 నుంచి ఆయన సెట్స్‌లోకి రానున్నారు. మా ఆనందాన్ని మాటల్లో చెప్పలేం. ఆయన రెస్ట్ తీసుకుంటూ కూడా సినిమా గురించే ఆలోచించేవారు. నేను ప్రతిరోజూ షూటింగ్ అప్‌డేట్ ఇచ్చాను. ఆయన లోకేషన్‌లో లేకపోయినప్పటికీ షూటింగ్‌లో పాల్గొంటూనే ఉన్నారు" అని చెప్పారు.ఈ ఏడాది జూన్‌లో ఆయన అనారోగ్యానికి గురయ్యారంటూ వార్తలు వచ్చాయి. దీంతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆయా కథనాలను ఆయన టీమ్ కొట్టి పారేసింది. దీనిపై ఆయన స్నేహితుడు క్లారిటీ ఇచ్చారు. ఆరోగ్యం బాగా లేదన్నమాట వాస్తవమే కానీ.. అది చాలా చిన్న సమస్య అన్నారు.

# మరో ప్రేమ కథలో 'సైయారా' హీరో?

రొమాంటిక్ డ్రామాగా మోహిత్ సూరి తెరకెక్కించిన 'సైయారా' చిత్రంతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు నటుడు అహాన్ పాండే. తొలి చిత్రంలోనే సినీప్రియుల్ని మెప్పించే నటనతో ఆకట్టుకుని బాలీవుడ్ పరిశ్రమలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు అహాన్. తాజాగా ఆయన మరో రొమాంటిక్ యాక్షన్





చిత్రానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. "అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహించనున్న యాక్షన్ రొమాంటిక్ చిత్రంలో అహాన్ పాండే నటించనున్నారు. 'సైయారా' సినిమాలో ఆయన నటించిన భావోద్వేగ సన్నివేశాలు అలీని బాగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది. ఇంకా పేరు ఖరారు చేయని ఈ సినిమాలో అహాన్ తొలి చిత్ర నటనకు పూర్తి భిన్నమైన కోణాన్ని ఆవిష్కరించి.. ప్రేమ, యాక్షన్‌లను మిళితం చేసి ఓ కొత్త నాటకీయ ప్రపంచాన్ని సృష్టించనున్నారు. అహాన్ పాత్రని కొత్త లుక్‌లో ఆవిష్కరించడానికి చిత్రనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దానికోసం లుక్ టెస్ట్‌లు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ సినిమా చిత్రీకరణ వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్నారు"అని చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం.